# పండుజుట్టు గాడిల్లు

కనక ప్రసాద్



**కథ:** పండుజుట్టు గాడిల్లు

**రచన:** కనక ప్రసాద్

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఫిబ్రవరి 2015

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=5111

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# పందుజుట్టు గాడిల్లు

పప్పులవీధింట్లో ఇద్దరే ఉంటునారు. శరమ్మేషారూ కళ్ళజోడత్తానూ. నట్టిల్లు కప్పు పడిపోయింది దూలం పుచ్చిపోయి. పెరటిల్లూ పడే పడిపోయింది, పిచ్చిమొక్కలు పెట్టీసి పెరటికంటే ముందర చిన్న పాఁవుల పుట్టా అదీను ఇదే ఓ పెరళ్ళాగ. నట్టిల్లు కారిపోతునాది. గుడ్డలన్నీ చాకలి బుట్టలో కుక్కీసి, పరుపు చుట్ట చుట్టీసి మంచం ఎత్తికట్టీసి ఇటువైపు సుబ్బరంగా కారకుండా ఉన్న మూల పెట్టీసి మాఁవగారిది పాత జంబుఖానా ఉంటే కప్పీసి పెట్టింది.

ఇటు వైపు కారకుండా ఉన్న మూల్న. ఈయన కుర్చీ ముందర వరండాలో వేసుకున్నారు. పెరట్లోంచి వంటింటి తలుపు గాలికి ధడీల్ ధడీలుమని చప్పుడూ, ఓ...మని నక్కలరుస్తునట్టుగ చప్పుడూను. “నక్కలే! నల్లావాళ్ళ కళ్ళాలంట కోళ్ళని తిండానికనొచ్చేయి...నక్కలూ!” అనీసి ఊరికే కుర్చీలోంచి లేచిపోతునారు శరమ్మేషారు. “నక్కలేఁవిటండీ అయ్యో నక్కలు కాదు ఈయనికి ముసిలిపిచ్చొచ్చీసిందిరా. నక్కలు కాదు గాలి! గాలీ వానానూ...” అనీసి కళ్ళజోడత్త. లేచిపోతున్నతన్ని భుజాల్నొక్కి మళ్ళీ కూచోబెట్టి.

మళ్ళీ కుర్చీలోంచి నిలబడిపోయి నావైపే మరిచిపోయి ఏదో వెతుకుతున్నట్టుగ చూసి “నువ్వు పందుజుట్టు గాడి కొడుకువి కావుట్రా?” అంటునారు – అదే ప్రశ్న ఇప్పటికి ఆరో మాటు.

“కానండీ...”

“ఆఁ... పందుజుట్టు గాడి రెండో పిల్లడివి కావూ?”

“కానండీ మాఁయ్యో గారూ!” అన్నాను తప్పు చేసిన వాళ్ళాగ. కర్రాలు గురువు గారి మనవణ్ణి, దొంగ రాఁవన్న గారి రెండోవాణ్ణి అమిరికాలో ఉంటునాఁవనీసి మూడూ మాట్లు చెప్పిందిప్పటికి. మళ్ళీ నా ప్రవరంతా చెప్పుకోవాలనిపించలేదు.

“కాఫీ తాగీరా నానా చల్లారేపోయిందీ!” అన్నాది. అడుక్కి ఇసకలాగ తగుల్తునాది కాఫీలో బెల్లం.

“ఇక్కడికెందుకు తెచ్చేవే పందుజుట్టు గాడింటికీ? ఇక్కడ జీబు జీబుమని నక్కల ఊళలూ ఇవీనూ? ఎలక చచ్చిన కంపూ ఇక్కడా! గెడ్డ పొంగితే ఇంట్లోకొచ్చెస్తుంది కాదుటే? మనింటికి పదా, ఇక్కడేఁవిటి?” అని లేచి నా పక్కనే నిలబడి తనూ చెప్పులు తొడిగీసుకుంటునారు శరమ్మేషారు.

“అయ్యో వల్లకాడు కూచోండి మీరలాక్కూచోండి ముందు! ఇది మనిల్లేనూ! పాత గుడ్డల మీద వాన్నీరు పడిపోయి ఇలాగ చి...న్న పిసరు వాసనొచ్చిందంతేనూ!” అని నాకు గొడుగు సాయం చేస్తునట్టు వీధిలోకొచ్చేసింది. “పితక్కా తడిసిపోయేవు ఇంట్లోకి వెళిపోవే పెద్దత్తా!” అంటే నవ్వుతునాది. “అక్ఖల్లేదిక్కడే బావున్నాదిరా నానా!” అని.

అర్జంటు పన్లున్నట్టు గబ గబా అంగలు వేసుకుని కరంటు స్తంభాన్నీ దూరంగా దాటిపోయి చీకట్లోకెళ్ళి పడిపోయేను. నక్కలు కావు, గాలేను. నడిచి నెమ్మదిగా వీధి కొసాకెళ్ళి అక్కడ కరంటు స్తంభం దెగ్గిరాగి వెనక్కి చూస్తునా ఇంకా అక్కడే నడ్రోడ్డు మీద నిలబడి చెయ్యూపుతునాది కళ్ళజోడత్త.

★

For Latest Telugu Books - Visit now:
Kinige.com